# ఆయన మనకు లేఖనమును అనుగ్రహించాడు: వ్యాఖ్యానమునకు పునాదులు

ఏడవ పాఠము

## లేఖనమును అనువర్తించుట

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బివిల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక


ఉపోద్ఘాతం ............ 1

అవసరత ............ 4

అనుబంధములు ............ 7

- దేవుడు ............ 7
  - నిత్య ఆలోచన ............ 9
  - స్వభావము ............ 10
  - నిబంధనా వాగ్దానములు ............ 11
- లోకము ............ 12
- ప్రజలు ............ 13
  - పాపభరితమైన స్వరూపములు ............ 14
  - మతపరమైన విభజనలు ............ 16
  - శ్రేణులు ............ 17

పురోగమనములు ............ 18

- యుగముల సంబంధమైన ............ 18
- సంస్కృతి సంబంధమైన ............ 21
- వ్యక్తిగతమైన ............ 24

ముగింపు ............ 24





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ఆయన మనకు లేఖనమును అనుగ్రహించాడు:

# వ్యాఖ్యానమునకు పునాదులు

ఏడవ పాఠము

లేఖనమును అనువర్తించుట

## ఉపోద్ఘాతం

సాధారణ జీవితములో మనము కొన్ని విషయములను తాత్కాలిక ఉపయోగము కొరకు, మరికొన్ని విషయములను సుదీర్ఘకాల ఉపయోగము కొరకు వ్రాస్తామని మనందరికీ తెలుసు. అవును, క్రీస్తు అనుచరులకు ఏనాడు నిరర్థకముకాని ఒక గ్రంథము ఉన్నది: అదే బైబిలు. తరము వెంబడి తరము దేవుని ప్రజలు లేఖనములను ఆనందించారు — మరియు మనము కూడా ఆనందించాలి, ఎందుకంటే ప్రతి యుగములోను ప్రతి చోట దేవుని కొరకు జీవించుటకు కావలసిన అనేక విషయములను బైబిలు చెబుతుంది. యేసు బైబిలును సమస్తము నెరవేర్చబడువరకు దేవుని పిల్లలకు ప్రామాణికతగా నిలిచియుండుదానిగా దేవుని వాక్యముగా చూశాడు. ఆయన అనుచరులముగా, మనము కూడా ఇలానే చేస్తాము.

*ఆయన మనకు లేఖనమును అనుగ్రహించాడు: వ్యాఖ్యానమునకు పునాదులు అను మన పాఠ్యక్రమములో ఇది ఏడవ పాఠము* మరియు దీనికి "లేఖనమును అనువర్తించుట" అను శీర్షికనిచ్చాము. ఈ పాఠములో, ఆధునిక శ్రోతలకు లేఖనము యొక్క వాస్తవిక అర్థమును ఎంతో ఉపయోగకరముగా చేయు పలు అనువర్తన విధానములను మనము సూచిద్దాము.

ఈ పాఠ్యక్రమములో, అనువర్తన ప్రక్రియను మనము ఈ విధంగా నిర్వచిద్దాము:

> సమకాలీన శ్రోతల యొక్క భావనలు, ప్రవర్తనలు మరియు భావోద్వేగముల మీద ప్రభావము చూపు విధముగా బైబిలు పత్రము యొక్క వాస్తవిక అర్థమును తగిన విధముగా వారికి అనుసంధానము చేయుట.

వాస్తవిక అర్థమును గూర్చి మనము ఇంతకు ముందు ఇచ్చిన నిర్వచనమును ఈ నిర్వచనము ఉపయోగిస్తుంది కాబట్టి, వాస్తవిక అర్థము అంటే ఏమిటో జ్ఞాపకము చేసుకొనుట సహాయకరముగా ఉంటుంది:

> లేఖనము దాని యొక్క మొదటి శ్రోతలకు తెలియజేయాలని దాని దైవిక మరియు మానవ రచయితలు ఉద్దేశించిన భావనలు, ప్రవర్తనలు మరియు భావోద్వేగాలు.

> రచయిత నిజముగా ఏమి చెప్పాడో మనము అర్థము చేసుకొనిన తరువాత మనము అనువర్తనమును ఇవ్వగలము. అనువర్తన అనునది వాక్యభాగము యొక్క



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> అర్థములో నుండి వెలువడుతుంది, మరియు వాస్తవిక అర్థమును వీలైనంత తెలుసుకొనుట మన గ్రహింపుకు తోడ్పడుతుంది కాబట్టి, వాస్తవిక శ్రోతలు మరియు మన వేదాంతశాస్త్ర అవగాహన ఒకే విధముగా ఉన్నదా? మనము మోషే నిబంధనకు ఆధీనములో ఉన్నామా? మనము ఏదో ఒక నియమమునకు ఆధీనములో ఉన్నామా? కాబట్టి, వేదాంతశాస్త్రము మరియు సాంస్కృతిక వాస్తవిక నేపథ్యము మరియు చరిత్రను అర్థము చేసుకొనుట దానిని సరిగా గ్రహించుటలో మనకు తోడ్పడుతుంది. మనము ఇప్పుడు క్రీస్తు యొక్క ముగించబడిన కార్యము యొక్క ఆధీనములో ఉన్నాము కాబట్టి క్రీస్తు యొక్క ముగించబడిన కార్యము ద్వారా ఆ అర్థమును వెలికి తీయాలో లేదో ఇప్పుడు మనకు తెలుసు.
>
> — డా. స్టీఫెన్ జే. బ్రామర్

ఇప్పుడు, అనువర్తన ప్రక్రియ ఎల్లప్పుడూ సులభమైనది కాదు, ఎందుకంటే బైబిలు వ్రాయబడిన కాలములకు మరియు మన దినమునకు మధ్య జరిగిన ప్రాముఖ్యమైన పురోగమనములను మనము పరిగణలోనికి తీసుకోవాలి. అయితే అనువర్తన ప్రక్రియ యొక్క లక్ష్యము లేఖనము మొదటిగా వ్రాయబడినప్పుడు మరియు ఇప్పుడు ఒకే విధముగా ఉన్నది: దేవుని చిత్తానుసారముగా దేవుని ప్రజల యొక్క భావనలను, ప్రవర్తనలను మరియు భావోద్వేగములను ప్రభావితము చేయుట.

వాస్తవిక అర్థము మరియు అనువర్తనమునకు మధ్య మనము చేయగల అత్యంత ప్రాముఖ్యమైన ఒక వ్యత్యాసము ఏమనగా, వాస్తవిక అర్థము యొక్క మన పరిశోధన లేఖనము దాని మొదటి శ్రోతల యొక్క భావనలు, ప్రవర్తనలు మరియు భావోద్వేగముల మీద చూపనుద్దేశించిన ప్రభావము మీద దృష్టిపెడుతుంది. అయితే అనువర్తనము యొక్క వ్యాఖ్యాన ప్రక్రియ ఈ స్థాయిలలో ఆధునిక శ్రోతలు ఏవిధంగా ప్రభావితము చేయబడాలి అను విషయము మీద దృష్టిపెడుతుంది.

మన అనువర్తనమునకు వాక్యభాగము యొక్క వాస్తవిక అర్థము కీలకమైయున్నది ఎందుకంటే, అది వాక్యభాగము యొక్క ప్రేరేపిత మరియు అధికారిక అర్థమైయున్నది. కాబట్టి, లేఖన భాగము యొక్క సరియైన ఆధునిక అనువర్తనము దాని యొక్క వాస్తవిక అర్థమునకు ఎల్లప్పుడు నమ్మకముగా ఉండాలి. అదే సమయములో, ఒక భావనలో మన ఆధునిక అనువర్తనములు ఎల్లప్పుడు వాస్తవిక అర్థమును మించి వెళ్లాలి, ఎందుకంటే అవి ఆధునిక కాలములు, సంస్కృతులు మరియు వ్యక్తులను పరిగణలోనికి తీసుకోవాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> బైబిలు భాగము యొక్క వాస్తవిక అర్థమును తెలుసుకొనుట దానిని మన జీవితమునకు అనువర్తించుటలో సహాయపడుతుంది, ఎందుకంటే దాని యొక్క వాస్తవిక ఉద్దేశ్యము, అనగా దాని యొక్క మొదటి శ్రోతలలో, దాని మొదటి పాఠకులలో, పరిస్థితుల వెలుగులో, వారి నేపథ్యము వెలుగులో లేఖన భాగము మార్పును తీసుకొని రావాలని దేవుడు ఉద్దేశించిన విధానము మరియు వారు ఎదుర్కొనిన శ్రమలు, మరియు శోధనల మధ్య ఆ సమయమందు వారు ఎరిగియుండిన లేక కలిగియుండిన లేఖనము, దాని వాస్తవిక అర్థములో ఒక కీలకమైన భాగమైయున్నది అని మనము గుర్తిస్తాము. అది వారి కొరకు దేవుని యొక్క అనువర్తనమైయున్నది. వాస్తవానికి ఆ అర్థము వారి జీవితములలో పరిశుద్ధాత్మ యొక్క పవిత్రపరచు ఉద్దేశ్యమును నెరవేర్చుచున్నది. సరే, వారి జీవితములలో ఆత్మ యొక్క ఉద్దేశ్యము మన జీవితములలో పరిశుద్ధాత్మ యొక్క ఉద్దేశ్యమునకు కొనసాగింపుగా ఉన్నది. కాబట్టి వారి పరిస్థితిని, వారి అవసరతను మనము ఎంత ఎక్కువగా అర్థము చేసుకుంటే, అంతగా వాస్తవిక నేపథ్యములో వాస్తవిక శ్రోతలకు దేవుడిచ్చిన ఆ వాక్యభాగము యొక్క ఉద్దేశ్యము నెరవేర్చబడుతుంది మరియు అది మన జీవితములో, మన పరిస్థితిలో ఆ వాక్యభాగమును అనువర్తించుటలో ఆత్మకు తోడ్పాటునిస్తుంది. మరియు కాపరులు, ప్రసంగీకులు, బోధకులుగా మనము లేఖన భాగమును అనువర్తించుచుండగా ఇది మనకు మార్గదర్శకముగా ఉండాలి. మార్పును కలిగించుట కొరకు, వారి జీవితములలో మార్పును తెచ్చుటకు దేవుడు దీనిని ఎలా ఉద్దేశించాడు మరియు అది నేడు మనలను మరింతగా క్రీస్తు యొక్క స్వరూపములోనికి మార్చుటకు పరిశుద్ధాత్మ ఉద్దేశ్యమునకు ఎలా తోడ్పాటునివ్వగలదు?
>
> — డా. డెన్నిస్ ఈ. జాన్సన్

అనువర్తన ప్రక్రియను గూర్చిన మన సంభాషణ మూడు విషయముల మీద దృష్టిపెడుతుంది: మొదటిగా, అనువర్తనము యొక్క అవసరతను మనము పరిగణిద్దాము. రెండవదిగా, అనువర్తనమును సాధ్యపరచు వాస్తవిక అర్థము మరియు ఆధునిక శ్రోతల మధ్య ఉన్న అనుబంధములను మనము పరీక్షిద్దాము. మరియు మూడవదిగా, బైబిలు వ్రాయబడిన సమయములకు మరియు నేటి జీవితములకు

మధ్య జరిగిన కొన్ని ప్రధానమైన పురోగమనములను మనము చూద్దాము. అనువర్తనము యొక్క అవసరతతో ఆరంభిద్దాము.

## అవసరత

యాకోబు 1:21-25లో అనువర్తనము యొక్క అవసరతను గూర్చి యాకోబు మాట్లాడిన విధానమును వినండి:

> అందుచేత సమస్త కల్మషమును, విఙ్టవీగుచున్న దుష్టత్వమును మాని, లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి. మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించువారునైయుండుడి. ఎవడైనను వాక్యమును వినువాడైయుండి దానిప్రకారము ప్రవర్తింపనివాడైతే, వాడు అద్దములో తన సహజముఖమును చూచుకొను మనుష్యుని పోలియున్నాడు. వాడు తన్ను చూచుకొని అవతలికి పోయి తానెట్టివాడో వెంటనే మరచిపోవునుగదా. అయితే స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి నిలుకడగా ఉండువాడెవడో వాడు విని మరచువాడు కాక, క్రియను చేయువాడైయుండి తన క్రియలో ధన్యుడగును (యాకోబు 1:21-25).

లేఖనము చెప్పు విషయములను తెలుసుకొనుట మాత్రమే చాలదు అని యాకోబు బోధించాడు. లేఖనము నుండి తగిన లాభములనుపొందుటకు, దాని ద్వారా మనము ప్రభావితము చేయబడాలి; మన భావనలు, ప్రవర్తనలు మరియు భావోద్వేగములు మారాలి. మనము దేవుని ఆశీర్వాదములను పొందగోరుచుంటే ప్రతి విశ్వాసికి ఇట్టి అనువర్తనము ఖచ్చితముగా అవసరమైయున్నది. అయితే అనువర్తనములోని ఈ పరిణామమునకు దారితీయు ప్రక్రియ విషయం ఏమిటి? మన భావనలు, ప్రవర్తనలు మరియు భావోద్వేగములు ప్రభావితము చేయబడవలసిన విధానమును నిర్ధారించుటకు కృషి చేయుట అవసరమా?



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> సరే, లేఖనములను ఒకని అనుదిన జీవితమునకు అనువర్తించుటకు మరియు ఔచిత్యముగా చేయుటకు ఉత్తమమైన మార్గము లేఖనము యొక్క విలువలు, లేక లేఖనము యొక్క బోధన, లేక లేఖనము యొక్క వేదాంతశాస్త్రము అనువర్తించబడు నేపథ్యమును గూర్చి ఆలోచన చేయుట అయ్యున్నది. మరొకసారి, ఇది నేను వ్యవహరించుచున్న వాక్యభాగము మీద ఆధారపడియుంటుంది, కాని సాధారణంగా లేఖనములో ప్రాముఖ్యమైన వైఖరులు ఉన్నాయి — మన దేవుని గూర్చి మనము ఆలోచనచేయు విధానము, మన పొరుగువానిని గూర్చి మనము ఆలోచన చేయు విధానము, నేను చూపవలసియుండిన దయ వంటివి — మరియు నేను జీవించవలసిన విధానమును నాకు చూపుతాయి. మరియు అట్టి విలువలు చాలా ప్రాముఖ్యమైయున్నవి. బైబిలును మనము ఒక చరిత్ర పుస్తకముగా లేక దాని వేదాంతశాస్త్రము విషయములో పొంతనలేనిదిగా మనము అధ్యయనము చేయుటకు ప్రయత్నించినప్పుడు, లేఖన భాగము మనకు నేర్పుచున్న నైతిక కోణమును పరిగణించని ప్రజలముగా ఉన్నప్పుడు, ఒక సమస్య ఎదురవుతుంది. అయితే లేఖనమంతటా స్పష్టముగా కనిపించు లేఖనము యొక్క అనుబంధ, నైతిక కోణమును పరిగణలోనికి తీసుకున్నప్పుడు, ప్రతి వాక్యభాగము మనలను సరియైన జీవితము జీవించునట్లు దానిని అనువర్తించుకొనుటకు పిలుపునిస్తుంది.
>
> — డా. డారెల్ ఎల్. బోక్

1 కొరింథీ. 10:11లో, ఈ మాటల ద్వారా సమకాలీన అనువర్తనమును వెదకుట యొక్క ప్రాముఖ్యతను పౌలు కనుపరచాడు:

> ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను (1 కొరింథీ 10:11).

ఈ అధ్యాయము యొక్క నేపథ్యములో, నిర్గమకాండము మరియు సంఖ్యాకాండము గ్రంథములను పౌలు కొరింథీయులకు జ్ఞాపకము చేస్తూ, నిర్గమకాండ కాలములోని ఇశ్రాయేలీయులు దేవుని మీద తిరుగుబాటు చేయుట ద్వారా పొందిన తీర్పును గూర్చిన వృత్తాంతములను తెలియజేశాడు. మరియు ఈ వచనములో, కొరింథులోని సంఘమునకు ఈ వృత్తాంతములను అనువర్తించుటకు అవసరమైన అడుగులను అతడు తీసుకున్నాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వాస్తవిక శ్రోతలు మరియు తన కొరింథు సంఘ శ్రోతల మధ్య ఉన్న అనుబంధములను లేక కొనసాగింపులను మరియు మోషే దినములకు మరియు తమ దినములకు మధ్య జరిగిన పురోగమనములు లేక మార్పులను పరిగణించుట ద్వారా పౌలు పాత నిబంధన వృత్తాంతములను క్రొత్త నిబంధన సంఘమునకు అనువర్తించాడు.

ఒక వైపున, “ఈ సంగతులు దృష్టాంతములుగా...మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను” అని చెప్పుట ద్వారా పౌలు ఈ ఇరు పక్షముల శ్రోతలను అనుబంధపరచాడు. ఈ అనుబంధమును చేయుట పౌలుకు కష్టమైన పని ఏమి కాదు. నిర్గమకాండము మరియు సంఖ్యాకాండము గ్రంథము వాస్తవముగా ఐగుప్తు నుండి బయటకు వచ్చిన తరువాత రెండవ తరము ఇశ్రాయేలీయుల కొరకు వ్రాయబడినది. మొదటి తరమువారు అనుభవించిన వైఫల్యములను పునరావృతము చేయవద్దని ఈ ప్రజలను హెచ్చరించుటకు ఇవి వ్రాయబడినవి. కాబట్టి, పౌలు మొదటిగా కొరింథీయులు మరియు వాస్తవిక శ్రోతల మధ్య ఉన్న పోలికల మీద దృష్టిపెట్టాడు: కొరింథులోని సంఘము వైఫల్యము అను అపాయమునకు అంచున ఉన్నది. కాబట్టి ఈ వృత్తాంతములు వాస్తవిక శ్రోతలను హెచ్చరించిన విధముగానే వారిని కూడా హెచ్చరించాయి.

మరొక వైపు, మోషే కాలము నుండి జరిగిన ప్రాముఖ్యమైన పురోగమనములను పరిగణలోనికి తీసుకొనుట ద్వారా పౌలు తన అనువర్తనమును సమర్థించాడు. ఇశ్రాయేలు వైఫల్యములు మొదటి తరము ఇశ్రాయేలీయుల జీవితములలో జరిగినవి, కాని అవి పౌలు శ్రోతల కొరకు మరియు ఇతర విశ్వాసులందరి కొరకు వ్రాయబడినవి. లేఖన నివేదిక పాత నిబంధన అనుభవములను సంఘము కొరకు ఉదాహరణలుగాను హెచ్చరికలుగాను మార్చింది, మరియు అవి “వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను.”

“యుగాంతమందు సంభవించు” అను వ్యక్తీకరణము పాత నిబంధన కాలము నుండి క్రొత్త నిబంధన కాలమును వ్యత్యాసపరచుటకు అనేకమంది క్రొత్త నిబంధన రచయితలు ఉపయోగించినదైయున్నది. ఈ మాటల ద్వారా, నిర్గమకాండము మరియు సంఖ్యాకాండము యొక్క వాస్తవిక శ్రోతలకు అందుబాటులోలేని విమోచన చరిత్రలో జరిగిన పురోగమనముల యొక్క లాభములు కొరింథీయులకు అందుబాటులో ఉన్నాయని పౌలు గుర్తించాడు. కొరింథీయులు మోషే కాలమునకు సుమారుగా వెయ్యి సంవత్సరముల తరువాత జీవించారు. వాస్తవిక శ్రోతల వలె వారు ఐగుప్తు నుండి కనానుకు ప్రయాణము చేయుటలేదు; వారు క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమి వైపుకు ప్రయాణించుచున్నారు. యుగముల యొక్క సంభావ్యత వారి మీదికి వచ్చియున్నది. ఫలితంగా, కొరింథీయుల కొరకు పౌలు యొక్క అనువర్తనము ఈ పురోగమనములను పరిగణలోనికి తీసుకుంది. మరియు 1 కొరింథీ. 10వ అధ్యాయములోని మిగిలిన భాగమంతటిలో పౌలు ఈ భిన్నత్వములను ఎత్తి చూపాడు, మరియు అక్కడ తమ వ్యక్తిగత క్రైస్తవ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

జీవితములలో లేక సంఘములో అనుబంధములలో దిగజారిపోవద్దని అతడు కొరింథీయులను హెచ్చరించాడు.

పాత నిబంధన గ్రంథములైన నిర్గమకాండము మరియు సంఖ్యాకాండమును పౌలు కొరింథులోని క్రైస్తవులకు అనువర్తించుట మనము లేఖనములను అనువర్తించు ప్రతిసారి జరుగు ఒక సామాన్య ప్రక్రియను ప్రతిబింబిస్తుంది. అనువర్తన ఎల్లప్పుడూ వాస్తవిక మరియు ఆధునిక శ్రోతల మధ్య అనుబంధములను మరియు వారి మధ్య జరిగిన పురోగమనములను పరిగణలోనికి తీసుకోవాలి. నేటి మన జీవితములకు లేఖనముల యొక్క అనువర్తనములను సరియైన విధానములో చేయుటకు ఈ అనుబంధములను మనము గుర్తించాలి మరియు ఈ పురోగమనములను పరిగణించాలి.

అనువర్తనము యొక్క అవసరతను ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, ఇప్పుడు బైబిలు గ్రంథముల యొక్క వాస్తవిక పాఠకులు మరియు ఆధునిక శ్రోతల మధ్య ఉన్న అనుబంధములు లేక కొనసాగింపుల మీద మనము దృష్టిపెడదాము.

## అనుబంధములు

పురాతన మరియు ఆధునిక శ్రోతల మధ్య అనుబంధములు లేక కొనసాగింపులు బైబిలు భాగములను ఆధునిక ప్రజలకు ఔచిత్యముగా చేస్తాయి. ఈ కొనసాగింపులను వర్ణించుటకు లెక్కలేనన్ని మార్గములు ఉన్నాయి.

ఈ పాఠములో, ఈ అనుబంధములను మనము మూడు ప్రధానమైన విభాగములుగా విభజిద్దాము. మొదటిగా, ఇరుపక్షముల శ్రోతలకు ఒకే దేవుడు ఉన్నాడు అని మనము చూద్దాము. రెండవదిగా, వారు ఒకే విధమైన లోకములో జీవించారు. మరియు మూడవదిగా, వారు ఒకే విధమైన ప్రజలైయున్నారు. ఈ విభాగములలో ప్రతిదానిని ఒకొక్కటిగా చూద్దాము, మరియు వారు ఒకే దేవుని కలిగియున్నారు అను వాస్తవముతో ఆరంభిద్దాము.

### దేవుడు

లేఖనములోని శ్రోతలందరు తమ స్వామిభక్తిని మరియు విధేయతను చూపవలసిన ఒకే దేవుడు ఉన్నాడు అని లేఖనములు స్పష్టము చేస్తాయి. మరియు సాంప్రదాయిక క్రైస్తవ వేదాంతశాస్త్రము

బోధించుచున్నట్లు, దేవుడు మారనివాడు, అనగా ఆయన మార్పుచెందడు. దేవుడు మారనివాడు కాబట్టి, మరియు ఆయనకు స్వామిభక్తిని మరియు విధేయతను చూపుట సార్వత్రిక బాధ్యత అయ్యున్నది కాబట్టి, లేఖనము వాస్తవిక శ్రోతల మీద చూపవలసియుండిన ప్రభావము మరియు ఆధునిక శ్రోతల మీద చూపవలసియుండిన ప్రభావము మధ్య బలమైన అనుబంధములు ఉన్నాయి.

> దేవుడు మారనివాడు అను మాటకు అర్థము ఏమిటంటే, ఆయన అస్తిత్వము, పూర్ణతలు, ఉద్దేశ్యములు మరియు వాగ్దానములు మార్పుచెందనివైయున్నవి. కాబట్టి ఆయన అస్తిత్వము, ఆయన స్వభావము, ఆయన సారము, ఆయన పూర్ణతలు, మరియు ఆయన ఈ గుణములను కలిగియున్న పరిమాణము, ఆయన ఉద్దేశ్యములు, ఆయన చేయుటకు నిర్థారించిన విషయములు, ఆయన వాగ్దానములు, మరియు ఆయన మనకు చెప్పిన ప్రతిది చేయు విధానము. దేవుడు ఈ విషయములలో మారనివాడైయున్నాడు. అంటే దేవుడు మనతో క్రియాశీలకముగా, అనుబంధ, వ్యక్తిగత రూపములో మనతో అనుబంధమును కలిగియుండడు అని దీని అర్థము కాదు. కాబట్టి ఆయన మన ప్రార్థనలను వింటాడు, మన పాపమును బట్టి చింతిస్తాడు, మన నమ్మకత్వమునందు ఆనందిస్తాడు. ఈ విధంగా దేవుడు ప్రధానముగా మారనివాడు, అనుబంధముల విషయములో మార్పుచెందువాడు అని అంటుంటారు. ఆయనతో మన అనుబంధము విషయములో ఆయనను వివిధ పరిమాణములలో అనువర్తించుకుంటారు, అయితే అదే సమయములో ప్రధానమైన గుణముల విషయములో మారనివానిగా ఉన్నాడు.
>
> — డా. కే. ఎరిక్ థోయెన్స్

> త్రియేక దేవుని ప్రధానమైన గుణములలో ఒకటి ఆయన మారని గుణమైయున్నది. అనేక వేదాంతశాస్త్ర పుస్తకములలో ఈ పదమును మీరు చూస్తారు. ఈ మారని గుణమును “మార్పుచెందని” అని అనువదించవచ్చు. మరియు ఇది అద్భుతమైన వార్త అయ్యున్నది, ఎందుకంటే మన జీవితములలో, మన లోకములో, మన అనుబంధములలో, మరియు మన నశ్వరమైన జీవితములలో కూడా ప్రతి విషయము యొక్క అశాశ్వతత్వము మరియు తాత్కాలికతను గూర్చి మనకు తెలుసు. దేవుని గూర్చిన వర్ణన మాత్రమే సర్వలోకములో స్థిరమైనది అని నా

> ఆలోచన. నిన్న, నేడు, నిరంతరం ఏకరీతిగా ఉన్న ఈ దేవుని దర్శనము వైపునకు అలసిన మన ప్రాణములను ఏమి ఆకర్షిస్తుంది? ఇది మనమంతా కలిగియున్న ఒక అమోఘమైన మానసిక మరియు ఆత్మీయ అవసరత అయ్యున్నది మరియు ఇట్టి పరిస్థితిలో స్థిరమైన బండ, నమ్మకమైన, పర్వతములు కదిలినప్పుడు మరియు సమస్తము సముద్రములో పడిపోవుచున్నట్లు అనిపించినప్పుడు మన ప్రాణములకు లంగరుగా పని చేయు... ఆ మారని దేవునియందు మనము బలమును పొందుకుంటాము అని నేననుకుంటాను.

— డా. గ్లెన్ స్కోర్గి

దైవిక మారనితనము అను బైబిలు భావన దేవుడు నిష్క్రియాత్మకముగా ఉన్నాడు అను అర్థమునివ్వదు. బైబిలు పదముల ప్రకారం, నిష్క్రియమైన దేవుడు ఒక పనికిమాలిన విగ్రహము అయ్యున్నది. అయితే లేఖనములోని దేవుడు తన సృష్టితో వాస్తవమైన రీతిలో మరియు అర్థవంతమైన మార్గములలో పాలుపంచుకొనుచున్నాడు.

దేవుని యొక్క మారని గుణములో మూడు సంక్లిష్టమైన కోణములు ఉన్నాయని సాంప్రదాయిక క్రైస్తవ వేదాంతశాస్త్రము సరిగానే ఉద్ఘాటించింది. మొదటిగా, దేవుని నిత్య ఆలోచన, లేక చరిత్ర కొరకు ఉన్నతమైన ప్రణాళిక, మారనిదైయున్నది.

## నిత్య ఆలోచన

దేవుని నిత్య ప్రణాళికను గూర్చి విభిన్నమైన క్రైస్తవ పరంపరలు విభిన్నమైన రీతులలో అర్థము చేసుకొనుచున్నప్పటికీ, దేవుడు చేసిన, చేయుచున్న, మరియు చేయబోవుచున్న ప్రతి విషయము ఒక ఐక్య ప్రణాళికలో భాగమైయున్నది అని మనమంతా సమ్మతించాలి. దేవుడు సమస్తమును ఎరిగినవాడైయున్నాడు, మరియు ఆయన సృజించిన గమ్యము వైపుకు చరిత్రను నిర్దేశించుటకు ఆయన ఆ జ్ఞానమును ఉపయోగించుచున్నాడు. యెషయా 46:10లో దేవుడు సెలవిచ్చినట్లు:

> నా ఆలోచన నిలుచుననియు నా చిత్తమంతయు నెరవేర్చుకొనెదననియు, చెప్పుకొనుచు ఆది నుండి నేనే కలుగబోవువాటిని తెలియజేయుచున్నాను. పూర్వకాలమునుండి నేనే యింక జరుగనివాటిని తెలియజేయుచున్నాను (యెషయా 46:10).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఎఫెసీ. 1:4, 11లో పౌలు వివరించినట్లు:

> జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను . . . మరియు క్రీస్తునందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తికలుగజేయవలెనని, దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమునుబట్టి మనలను ముందుగా నిర్ణయిం...చెను (ఎఫెసీ. 1:4, 11).

దేవుడు సమస్తము కొరకు ప్రణాళికను కలిగియున్నాడు అని పౌలు స్పష్టము చేశాడు. మరియు ఈ ప్రణాళిక ఆయన విశ్వాసులను రక్షణ కొరకు "ఎన్నుకొనిన" లేక ముందుగా నిర్ణయించిన కాలము నుండి ఉనికిలో ఉన్నది. అవును, ముందుగా నిర్ణయించుట అను విషయమును విభిన్నమైన పరంపరలు విభిన్నమైన రీతులలో వ్యాఖ్యానించాయి. అయితే లోకమును సృజించక మునుపే దేవుడు ముందుగా నిర్ణయించాడు అను విషయము నిస్సందేహమైయున్నది. ముందు నిర్ణయము ఆయన నిత్య ఆలోచనలో భాగమైయున్నది. మరియు ఈ ఆలోచన మారనిదైయున్నది, ఎందుకంటే దానికి అనుగుణంగా ఉండు విధంగా దేవుడు సమస్తమును జరిగిస్తాడు.

దేవుని ప్రణాళికలోని మారని గుణము, జాగ్రత్తగా పరిశీలన చేస్తే ప్రాచీన కాలములో దేవుని మార్గములు నేటి ఆయన మార్గములను పోలియున్నవి అను నిశ్చయతనిస్తుంది. ఏదో ఒక స్థాయిలో, తన ప్రాచీన ప్రజల కొరకు దేవుని చిత్తము మరియు మన కొరకు ఆయన కలిగియున్న చిత్తము పోలిక కలిగియున్నది, ఎందుకంటే ఈ రెండు సృష్టి కొరకు ఆయన కలిగియున్న ఏక మారని ఉద్దేశ్యములో సరిగా సరిపోతాయి.

రెండవదిగా, దేవుడు తన స్వభావము విషయములో కూడా మారనివాడైయున్నాడు. ఆయన సారము, వ్యక్తిత్వము మరియు గుణములు ఎన్నడును మార్పుచెందవు.

## స్వభావము

ఇప్పుడు స్పష్టముగా, దేవుడు తన స్వభావములోని పలు కోణములను ఇతర సమయముల కంటే ఎక్కువగా కొన్ని సమయములలో ప్రధానముగా బయలుపరుస్తాడు. కొన్నిసార్లు ఆయన తన కనికరమును కనుపరుస్తాడు, మరికొన్నిసార్లు ఉగ్రతను చూపుతాడు. కొన్నిసార్లు ఆయన తన సర్వజ్ఞతను కనుపరుస్తాడు, మరికొన్నిసార్లు దానిని దాచియుంచుతాడు. అయితే ఆయన గుణముల యొక్క సంపూర్ణత — ఆయన నిత్య స్వభావము — ఎల్లప్పుడూ ఒకే విధముగా ఉంటుంది. ఇందుమూలముగానే యాకోబు 1:17లో, యాకోబు దేవుని గూర్చి ఇలా మాట్లాడుతున్నాడు:

> జ్యోతిర్మయుడగు తండ్రి . . . ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు (యాకోబు 1:17).

లేఖనము యొక్క వాస్తవిక అర్థము మరియు ఆధునిక అనువర్తనము మధ్య ఎల్లప్పుడూ ప్రాముఖ్యమైన అనుబంధములు ఉన్నాయని చూచునట్లు దేవుని యొక్క మారని గుణము మనకు సహాయపడుతుంది. ఒక వాక్యభాగము ఒక దైవిక గుణమును గూర్చి మాట్లాడునప్పుడు, వాస్తవిక శ్రోతలు ఆ గుణమును దేవుని యొక్క ఇతర గుణముల దృష్ట్యా అర్థము చేసుకోవాలని ఆపేక్షించబడింది. ఇదే విధముగా, ఆధునిక శ్రోతలు కూడా దేవుని గుణములను ఏనాడు చిన్నబుచ్చని రీతులలో ప్రతి లేఖన ఉద్ఘాటనలను అనువర్తించాలని ఆపేక్షించబడింది. ఈ కారణం చేత, దేవుని యొక్క మారని గుణములు ఎల్లప్పుడూ వాస్తవిక అర్థము మరియు ఆధునిక అనువర్తనముల మధ్య కొంత పోలికను రూపొందిస్తాయి.

మూడవదిగా, దేవుడు తన నిబంధనా వాగ్దానముల విషయములో మారనివాడు లేక మార్పులేనివాడైయున్నాడు. దేవుడు తాను నిబంధనలో వాగ్దానము చేసిన ప్రతి విషయమును నెరవేర్చుతాడు.

## నిబంధనా వాగ్దానములు

దేవుడు చెప్పు ప్రతి మాట ఒక వాగ్దానమైయున్నది అని కొందరు క్రైస్తవులు అపార్థము చేసుకుంటారు. అయితే వాస్తవము ఏమిటంటే దేవుడు ఒక మొక్కుబడిని తీసుకొనినప్పుడు, లేక ఒక నిబంధన చేసినప్పుడు, లేక ఒక ఒడంబడికను చేసినప్పుడు మాత్రమే వాగ్దానము చేస్తాడు. సంఖ్యా. 23:19లో మనము చదువునట్లు:

> దేవుడు అబద్ధమాడుటకు ఆయన మానవుడు కాడు. పశ్చాత్తాపపడుటకు ఆయన నరపుత్రుడు కాడు ఆయన చెప్పి చేయకుండునా? ఆయన మాట యిచ్చి స్థాపింపకుండునా? (సంఖ్యా. 23:19).

దేవుడు వాగ్దానము చేసినప్పుడు, ఆయన మాట మారనిదైయుంటుంది. లేనియెడల, ఆయన తన మనస్సును మార్చుకొనుటకు స్వతంత్రుడైయున్నాడు. ఆదికాండము 15లో అబ్రాహాము సంతతిని ఆకాశ నక్షత్రముల వలె లెక్కకు మించినవారిగా చేస్తాను అని దేవుడు చేసిన వాగ్దానమును పరిగణించండి. ఈ ప్రతిపాదనకు అబ్రాహాము కృతజ్ఞుడైయ్యాడు, కాని దానిని స్థిరపరచమని అతడు దేవుని కోరాడు. కాబట్టి, అతనితో ఒక నిబంధన చేయుట ద్వారా దేవుడు స్పందించాడు.

అయితే, దేవుడు వాగ్దానము చేయని సందర్భాలలో, ఆయన మాటలను శాపములను గూర్చిన హెచ్చరికలు మరియు ఆశీర్వాదముల ప్రతిపాదనలుగా మనము ఉత్తమమైన రీతిలో అర్థము చేసుకోవచ్చు. ఉదాహరణకు, యోనా గ్రంథములో నీనెవె పట్టణమును నాశనము చేస్తానని దేవుడు హెచ్చరించిన విధానమును, తరువాత ప్రజలు పశ్చాత్తాపపడినప్పుడు దానిని విడిచిపెట్టిన విధానమును జ్ఞాపకము చేసుకోండి. నిస్సందేహముగా, ఆ సమయమందు నీనెవెను నాశనము చేయు విషయములో దేవుడు మనస్సు మార్చుకున్నాడు. అయితే వారిని విడిచిపెట్టినప్పుడు ఆయన ఏ విధమైన వాగ్దానములను ఉల్లంఘించలేదు. నిబంధనా వాగ్దానములు దేవుడు నిబంధనా ఒడంబడికల ద్వారా చేసిన ప్రమాణములైయున్నవి.

దేవుడు తన నిబంధనను మరియు తన నిబంధనా వాగ్దానములను నెరవేర్చుతాడు అని లేఖనములోని ప్రతి దేవుని ప్రత్యక్షత ఊహిస్తుంది. వాస్తవిక శ్రోతలు లేఖనములోని ప్రతి భాగమును దీని వెలుగులోనే అర్థము చేసుకోవాలి, మరియు ఆధునిక శ్రోతలు కూడా ఇలానే చేయాలి. దేవుని యొక్క మారని వాగ్దానములపై మనము సంపూర్ణమైన నిశ్చయతను కలిగియుండాలి. మరియు ఆయన ప్రతిపాదనలు మరియు హెచ్చరికలు విధేయత చూపునట్లు మనలను పురికొల్పాలి.

లేఖనము యొక్క మొదటి శ్రోతలు కలిగియున్న అదే దేవుని మనము కూడా కలిగియున్నాము అని మనము చూశాము కాబట్టి, మనము అదే విధమైన లోకములో నివసించుచున్నాము అను సత్యమును ఇప్పుడు చూద్దాము.

## లోకము

అనేక యుగములుగా లోకము స్థిరముగా ఉన్నదా లేక మార్పు చెందుతుందా అను విషయమును గూర్చి తత్వవేత్తలు పోరాడుచున్నారు. అనేక విధాలుగా, ఈ రెండు వాస్తవములైయున్నవి అని సామాన్య అనుభవము మనకు తెలియజేస్తుంది. దేవుని సృష్టి ఎల్లప్పుడూ మార్పుచెందుతుంది, కాని లోకములోని అనేక విషయములు లేఖనము యొక్క శ్రోతలందరికీ స్థిరముగా ఉన్నవి. మనము లేఖనములను నేటి దినములకు అనువర్తించినప్పుడు, ఈ రెండు సత్యములను మనము పరిగణలోనికి తీసుకోవాలి.

"చరిత్ర పునరావృతమవుతుంది" అను ఒక పాత నానుడి ఉన్నది, మరియు నేటి సన్నివేశములు మునుపు జరిగిన సన్నివేశములను పోలినవిగా ఉన్నాయని మనము అర్థము చేసుకోగలుగుతాము. లేఖనము యొక్క వాస్తవిక శ్రోతల వలె, మనము దేవుడు సృజించిన లోకములో జీవిస్తున్నాము. మరియు మనము పాపములో పడిపోయినప్పటికీ, మనము దేవుని విమోచనను కూడా అనుభావించాము. పాత నిబంధన విశ్వాసులు ఇతర ప్రజలు మరియు దురాత్మల శక్తుల నుండి వ్యతిరేకతను ఎదుర్కొన్నారు,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు అదే విధమైన వ్యతిరేకతను ఈనాడు మనము కూడా ఎదుర్కొంటాము. వీటన్నిటిని జయించడానికి వారు దేవుని సహాయముపై ఆధారపడ్డారు; మనము కూడా ఆయన సహాయముపైనే ఆధారపడుతున్నాము. అలాగే ప్రకృతి యొక్క సామాన్య పద్ధతులు లేక నియమముల విషయములో కూడా మనము స్థిరత్వమును చూస్తాము. సూర్యోదయము మరియు సూర్యాస్తమయమును గూర్చి, మానవ రోగమును గూర్చి, ఆహారము మరియు నీటి యొక్క అవసరతను గూర్చి, మరియు లెక్కలేనన్ని ఇతర విషయములను గూర్చి లేఖనములు మాట్లాడునప్పుడు, లేఖనము యొక్క మొదటి శ్రోతలు నివసించిన లోకమును పోలిన లోకములోనే మనము నివసించుచున్నాము అని స్పష్టమవుతుంది.

మరింత విశేషమైన మరియు సంకుచితమైన మార్గములలో కూడా, లేఖనము యొక్క వాస్తవిక శ్రోతల లోకమునకు మరియు మన లోకమునకు మధ్య అనేక పోలికలను మనము చూస్తాము. ఉదాహరణకు, నిర్గమకాండము 20వ అధ్యాయములో ఇశ్రాయేలుకు ఇవ్వబడిన పది ఆజ్ఞలు పాత నిబంధనలో నివసించిన మిగిలిన దేవుని ప్రజలందరికీ ఒక ప్రాముఖ్యమైన నేపథ్యమును అందించాయి. క్రొత్త నిబంధనలో ఆయన ప్రజల జీవితములను నడిపించుటకు ఇవే నిబంధనలు మరొకసారి ఉపయోగించబడినవి. 2 తిమోతి 3:16, 17లో పౌలు బోధించినట్లు, ఇవే ఆజ్ఞలు నేడు సంఘమును కూడా నడిపించుచున్నాయి.

ఇదే విధముగా, దేవుని ప్రజల యొక్క నిత్య రాజవంశమునకు శిరస్సుగా దేవుడు దావీదును ఎన్నుకొనుట, పాత నిబంధనలో దేవుని రాజ్యమునకు, మరియు క్రొత్త నిబంధనలో గొప్ప దావీదు కుమారునిగా యేసు యొక్క రాజరికమునకు చారిత్రిక నేపథ్యమును అందించింది. మరియు ప్రకటన 22:16 వంటి చోట్ల మనము నేర్చుకొనునట్లు, దావీదు రాజుగా ఆయన నిత్య పరిపాలన వలన సంఘము యేసును మన రాజుగా మరియు ప్రభువుగా సేవించుట కొనసాగించుచున్నది.

ఇట్టి ఉదాహరణలు తెలియజేయుచున్నట్లు, మన లోకము మరియు లేఖనము యొక్క మొదటి శ్రోతల లోకముల మధ్య ఉన్న అనుబంధములు బైబిలు యొక్క సరియైన ఆధునిక అనువర్తనములను నిర్ధారించుటలో మనకు సహాయపడగలవు.

లేఖనము యొక్క శ్రోతలందరు ఒకే దేవుని కలిగియున్నారు మరియు ఒకే లోకములో జీవించుచున్నారు అని మనము చూశాము కాబట్టి, మనము ఒకే విధమైన ప్రజలైయున్నందు వలన మన మధ్య ఉన్న అనుబంధములను పరిగణిద్దాము.

## ప్రజలు

ఆధునిక ప్రజలు కనీసం మూడు మార్గములలో లేఖనములను మొదటిగా పొందుకున్న ప్రజలను పోలియున్నారు. మొదటిది, మానవులంతా ఎప్పుడు లేదా ఎక్కడ నివశించారు అను దానితో నిమిత్తము

లేకుండా, దేవుని యొక్క పాపభరితమైన స్వరూపములైయున్నారు. రెండవదిగా, మనము మతపరమైన విభజనలను అనుభవిస్తాము. మరియు మూడవదిగా, మానవాళిలో నేటికి అవే వర్గములకు చెందిన ప్రజలు ఉన్నారు. మానవులందరూ దేవుని యొక్క పాపభరితమైన స్వరూపములైయున్నారు అను వాస్తవమును చూస్తూ ఆరంభిద్దాము.

## పాపభరితమైన స్వరూపములు

ఆదికాండము 1:27 వంటి వాక్యభాగములలో, దేవుడు మానవాళిని సృజించినప్పుడు వారిని తన స్వరూపమందు చేశాడు అని మనకు తెలుపబడింది. ఇతర విషయములతో పాటు, మానవులు తార్కికమైనవారు, భాషలను ఉపయోగించువారు, నైతికమైనవారు మరియు దేవుని యొక్క మతపరమైన తోటి-పనివారు అని దీని అర్థము.

అదే సమయములో, మానవులందరు పాపములో పడిపోయారు. నేడు మానవులమైన మనము దేవుని మహిమపరచు విధానములో మహిమపరచుటకు మన తార్కిక, భాషాపరమైన, నైతిక మరియు మతపరమైన సామర్థ్యములను ఉపయోగించము. అవిశ్వాసులు దేవుని పరిపాలనకు సమర్పించుకోనవసరం లేదు అను విధముగా పని చేస్తారు. విశ్వాసులు కూడా ఆయనకు స్వామిభక్తిని చూపవలసిన విషయములో విఫలమవుతారు. 1 రాజులు 8:46లో దేవాలయము యొక్క ప్రతిష్ట సమయమున సొలొమోను చెప్పినట్లు:

> పాపము చేయనివాడు ఒకడును లేడు (1 రాజులు 8:46).

> క్రమబద్ధమైన వేదాంతశాస్త్రములో, సంపూర్ణ దుర్నీతి అను ఒక బోధన ఉన్నదని మీకు తెలుసా. అనగా మానవుని యొక్క ఉనికి, అతని ఆలోచన, భావనలు మరియు ప్రవర్తన, సమస్తము పాపము ద్వారా కలుషితమైపోయింది, తద్వారా అతడు చేయు ప్రతిది, దేవుని ఆజ్ఞలు మరియు పరిశుద్ధమైన పరిమాణమును ఉల్లంఘించి చేస్తాడు. కాబట్టి, పాపపు స్వభావము అనునది ఉన్నది. మరియు దేవునితో అనుబంధము విషయములో ఆ సమస్య ఎంత సామాన్యమైనదో బైబిలు మాట్లాడుతుంది.
>
> — డా. లూయిస్ ఒర్టేజ

> నేడు మానవశాస్త్ర మరియు సమాజశాస్త్ర అధ్యయనములలో అడుగు గొప్ప ప్రశ్నలలో ఒకటి ఏమిటంటే, మానవాళికి పాపపు స్వభావము ఉందా లేదా. మరియు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సంవత్సరములుగా, మరలా మరలా, మానవ విద్య, మానవ పురోగమనము, మానవ అధ్యయనమును గూర్చిన సిద్ధాంతములు వాస్తవిక పాపము అను బండ మీద నిర్మించబడినవి, ఎందుకంటే మనమంతా పతనమైన స్వభావమును కలిగియున్నాము అనునది వాస్తవమైయున్నది… అనగా, వాస్తవానికి, మానవులమైన మనము సాధన, విజయము, స్వాస్థ్యము కొరకు స్వార్థపు వాంఛతో నిండియుంటాము మరియు అది మనము చేయు విషయములన్నిటిని నియంత్రిస్తుంది. మానవులు స్వాభావికముగా మంచివారు అని మీరు తలంచినట్లయితే, మీరు మానవ ప్రవర్తనను అర్థము చేసుకోలేరు. వాస్తవానికి, మానవ జాతి యొక్క చరిత్రను మీరు పరిశీలన చేసినట్లయితే, లేదు, మనము స్వాభావికముగా మంచివారము కాదు అని మీరు చెప్పవలెను; మనము స్వాభావికముగా దుష్టత్వముతో కూడిన స్వార్థపరులమైయున్నాము. అయితే బైబిలును గూర్చి ఒక ఆసక్తికరమైన విషయము ఏమిటంటే, మనము దేవుని స్వరూపమందు చేయబడితిమి అని అది మనకు చెబుతుంది. మరియు నా ఆలోచన ప్రకారం, అది మానవాళిని గూర్చిన ఒక అద్భుతమైన బైబిలు దృష్టికోణమైయున్నది, ఎందుకంటే దుష్టత్వము యొక్క ఉనికిని గుర్తించు అనేకమంది ఇతర మానవశాస్త్రవేత్తలు మరియు సమాజశాస్త్రవేత్తలు ఇలా చెబుతారు, “అయ్యో, మానవులు బాగుపడు ఎలాంటి నిరీక్షణ లేకుండా దుష్టులైయున్నారు; మనము కోతి జాతిలో అత్యంత కలహప్రియులమైయున్నాము అంతే తేడా.” “అయ్యో లేదు, మనము పతనమైపోయాము, కాని మనము దేవుని స్వరూపమందు చేయబడ్డాము.”

— డా. జాన్ ఒస్వల్ట్

లేఖనము యొక్క గ్రహీతలు అందరు, వారు ప్రాచీనులు కావచ్చు లేక ఆధునికులు కావచ్చు, అంతా ఒకే పాప స్వభావమును పంచుకొనుచున్నారు. మరియు ఏదో ఒక విధముగా, లేఖనములోని ప్రతి భాగము యొక్క వాస్తవిక అర్థము ఈ మానవ పరిస్థితిని ఉద్దేశించి మాట్లాడుతుంది. మనమంతా పాపము ద్వారా భ్రష్టమైపోయిన దేవుని స్వరూపములమైయున్నాము. లేఖనముల యొక్క వాస్తవిక శ్రోతలందరితో మనము ఈ గుణములను పంచుకుంటాము కాబట్టి, ప్రతి బైబిలు భాగములో నుండి అర్థవంతమైన ఆధునిక అనువర్తనములను వెలికితీయుటకు ఈ పోలికలు సహాయము చేస్తాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుని యొక్క పాపభరితమైన స్వరూపములముగా ఉండుటతో పాటుగా, మనము ఒకే విధముగా మతపరమైన విభజనలను ఎదుర్కొంటాము కాబట్టి లేఖనము యొక్క వాస్తవిక మరియు ఆధునిక శ్రోతలు పోలికలు కలిగియుంటారు.

## మతపరమైన విభజనలు

మొదటి లేఖనములు ప్రేరేపించబడిన కాలము మొదలుకొని, లేఖనము యొక్క పాఠకులు ఎల్లప్పుడూ మూడు మతపరమైన గుంపులలో ఒక దానికి చెందినవారైయుండిరి: అవిశ్వాసులు, అబద్ధ విశ్వాసులు, మరియు విశ్వాసులు.

అవిశ్వాసులు దేవునికి సమర్పించుకొనుటకు నిరాకరించుట వలన తమను తాము దేవునికి విరోధులుగా చేసుకుంటారు. మానవాళి యొక్క విభజనలో ఇశ్రాయేలు మరియు సంఘమునకు దేవుడిచ్చిన విశేషమైన ప్రత్యక్షతలను విననివారు, మరియు వినినవారు ఉంటారు.

అబద్ధ విశ్వాసులు దేవునితో పైపై సమర్పణలు చేస్తారు. వారు బయటకు విశ్వాసుల వలె కనిపించవచ్చు, కాని వారికి నిజమైన విశ్వాసము ఉండదు, మరియు ఫలితంగా వారు ఆయన యొక్క నిత్య తీర్పు నుండి విమోచనను పొందలేరు.

దీనికి భిన్నముగా, విశ్వాసులు దేవుని పట్ల నిజాయితీగల, నమ్మకమైన సమర్పణలను కలిగియుండి, తద్వారా పాపము నుండి విమోచించబడి దేవుని నిత్య తీర్పు నుండి రక్షింపబడతారు.

సాధారణ పదములలో, ఈ మూడు మత గుంపులకు లేఖనము యొక్క ఆధునిక అనువర్తనములు ఇవే గుంపులకు వాస్తవిక అనువర్తనములను పోలినవిగా ఉండాలి. అవిశ్వాసుల విషయములో, లేఖనములు ముందుగా పాపమును నియంత్రించుటకు, వారి నశించిపోయిన స్థితిని తెలియపరచుటకు, మరియు వారిని రక్షింపబడు విశ్వాసములోనికి పిలచుటకు రూపొందించబడినవి; ఆధునిక అనువర్తనములో, మనము ఇలానే చేస్తాము. అబద్ధ  విశ్వాసుల విషయములో, బైబిలు భాగములు పాపమును నియంత్రించుటకు, వారి వేషధారణను బట్టబయలు చేయుటకు, మరియు రక్షింపబడు పశ్చాత్తాపములోనికి పిలచుటకు రూపొందించబడినవి; ఆధునిక అనువర్తనములో, మనము ఇవే లక్ష్యముల కొరకు పని చేస్తాము. విశ్వాసుల విషయములో, బైబిలు భాగములు వారి పాపమును అదుపుచేయుటకు, వైఫల్యమును గూర్చి హెచ్చరించుటకు, దేవుని కృపలో వారిని కృతజ్ఞతతో కూడిన జీవితములోనికి నడిపించుటకు రూపొందించబడినవి; మరియు ఆధునిక క్రైస్తవులముగా, మనము లేఖనములను ఈ లక్ష్యములను దృష్టిలో ఉంచుకొని అనువర్తిస్తాము.

పాపభరితమైన స్వరూపములు ఉండుట మరియు మతపరమైన విభజనలను అనుభవించుటతో పాటుగా, ఒకే విధమైన శ్రేణులుగల ప్రజలు చరిత్రయందంతటా ఉనికిలో ఉన్నారు కాబట్టి వాస్తవిక మరియు ఆధునిక శ్రోతలు పోలికలుగలవారిగా ఉన్నారు.

## శ్రేణులు

మానవులను అనేక విధములుగా విభాగించవచ్చు. ఉదాహరణకు, మనము కలిగియున్న కొన్ని లక్షణములు లేక గుణముల ఆధారంగా మనము విభాగించబడవచ్చు. కొందరు ముసలివారు, మరికొందరు యౌవ్వనులు; కొందరు పురుషులు, మరికొందరు స్త్రీలు; కొందరు ధనికులు, మరికొందరు దరిద్రులు; కొందరు బలమైనవారు, మరికొందరు బలహీనులు; మొదలగు విభజనలు. ఇతరులతో మనము కలిగియుండు అనుబంధముల ద్వారా కూడా మనము విభాగించబడవచ్చు. మనము తల్లిదండ్రులము, పిల్లలము, సహోదరీ సహోదరులము, యజమానులము, సేవకులము, స్నేహితులము, లేక ఇంకా ఏదైనా అనుబంధము కలిగినవారము కావచ్చు. లేక మనము చేసిన పనుల ఆధారంగా కూడా, యోధులుగా మరియు నేరస్తులుగా మనము విభాగించబడవచ్చు; లేక మన వృత్తుల ఆధారంగా, కాపరులు మరియు రైతులు. లేఖనము యొక్క వాస్తవిక శ్రోతల విషయములో కూడా ఇదే నిజమైయున్నది.

వాస్తవానికి, లేఖనములోని అనేక భాగములు ఒక శ్రేణి ప్రజల కొరకు ఉద్దేశించబడినవి. కోపముతో ఉన్నవారు, లేక ప్రేమగలవారు, లేక సోమరులు, లేక పశ్చాత్తాపపడువారు, లేక ధనికులు, లేక పేదలు వంటి ప్రజల మీద లేఖనభాగములు దృష్టిపెట్టుటను మనము చూస్తాము. ఆలాగే భర్తలు, లేక భార్యలు, లేక పిల్లలు, లేక సేవకులు, లేక దొంగలు, లేక ఉద్యోగులు వంటి ప్రజలకు విశేషముగా ఉద్దేశించబడిన వాక్యభాగములను కూడా మనం చూస్తాము.

ప్రతి యుగములోను ఇదే రకమైన ప్రజలు ఉనికిలో ఉంటారు కాబట్టి, వారు వాస్తవిక శ్రోతలు మరియు తరువాత వచ్చిన శ్రోతలందరి మధ్య అర్థవంతమైన అనుబంధములను రూపొందిస్తారు. ఈ అనుబంధములన్నీ మన అనువర్తనమును నిర్దేశించుటలో సహాయపడతాయి. ఐశ్వర్యమును గూర్చిన వాక్యభాగములలో నుండి ప్రాచీన మరియు ఆధునిక ధనిక ప్రజలు అందరు ఒకే రకమైన అనువర్తనములను పొందుకోవచ్చు. ప్రాచీన మరియు ఆధునిక నాయకులు నాయకత్వమును గూర్చిన వాక్యభాగముల నుండి ఒకే రకమైన అనువర్తనములను వెలికితీయవచ్చు. ఇలాగే ఇంకా ఎన్నో. మన జీవితములకు బైబిలును అనువర్తించుటకు మనము చేయు ప్రయత్నములన్నీ లేఖనము యొక్క మొదటి శ్రోతలతో మనము ఇట్టి అనుబంధములను కలిగియుండగలము అని గుర్తించుట ద్వారా సహాయమును పొందగలవు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇప్పటి వరకు లేఖనమును అనువర్తించవలసిన అవసరతను విశదీకరించి, వాస్తవిక మరియు ఆధునిక శ్రోతల మధ్య ఉన్న కొన్ని ప్రాముఖ్యమైన అనుబంధములను పరిగణించాము కాబట్టి, ఇప్పుడు మన అనువర్తనము మీద ప్రభావము చూపగల వాస్తవిక మరియు ఆధునిక శ్రోతల మధ్య ఉన్న పురోగమనముల మీదికి మన దృష్టిని మళ్లించుదాము.

# పురోగమనములు

బైబిలు చాలా పరాయిదిగాను, వేరొక లోకములో నుండి వచ్చినదిగాను అనిపిస్తుంది అని బైబిలును చాలా జాగ్రత్తగా చదివిన మరియు అధ్యయనం చేసిన అనేకమంది ప్రజలు అంటుంటారు, మరియు చాలా వరకు ఇది వాస్తవమైయున్నది. బైబిలులోని గ్రంథములు అనేక సంవత్సరముల క్రితం వ్రాయబడినవి. మనలో చాలామందిమి చదవలేని భాషలలో, మనకు భిన్నమైన సంస్కృతులకు అవి వ్రాయబడినవి. మరియు మన వ్యక్తిగత జీవితములు కూడా లేఖనములోని వాస్తవిక శ్రోతల జీవితములకు ఎంతో భిన్నమైనవిగా ఉన్నాయి. కాబట్టి, ఏదో ఒక విధముగా, బైబిలును మనము ఆధునిక జీవితమునకు అనువర్తించునప్పుడు మనము ఈ విషయములన్నిటిని పరిగణలోనికి తీసుకోవాలి.

తరువాత పాఠములో, ఇట్టి భిన్నత్వములను చూచు పలు విధానములను మనము దగ్గరగా పరిశీలన చేద్దాము. కాబట్టి ప్రస్తుతానికి, లేఖనము ప్రేరేపించబడిన నాటి నుండి మూడు ప్రధానమైన పురోగమనములను మనము గుర్తిస్తాము, మరియు బైబిలు గ్రంథములను ఆధునిక దినములలో అనువర్తించునప్పుడు మనము వీటిని పరిగణలోనికి తీసుకోవాలి: యుగముల సంబంధమైన, సాంస్కృతిక మరియు వ్యక్తిగత పురోగమనములు. విమోచన చరిత్రలో యుగముల సంబంధమైన పురోగమనములను మనము మొదటిగా చూద్దాము.

## యుగముల సంబంధమైన

ప్రపంచ చరిత్రను గూర్చి బైబిలు దృష్టికోణమును క్రైస్తవులు తరచుగా మూడు దశలలో క్రోడీకరించారు: సృష్టి, దేవుడు మొదటిగా లోకమును సృజించిన కాలము; పతనము, మానవాళి మొదటిగా పాపము చేసి, దేవుని ద్వారా శాపమును పొందిన కాలము; మరియు విమోచన, పతనము తరువాత కాలము, దీనిలో దేవుడు మనలను మన పాపము నుండి విమోచిస్తాడు. ఆదాము హవ్వలు పాపములో పడిన తరువాత



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వెంటనే, దేవుడు సుదీర్ఘమైన, నిదానమైన విమోచన ప్రక్రియను ఆరంభించాడు. మరియు సహస్రాబ్దులన్నిటిలో, శపించబడిన సృష్టిలో మరియు సృష్టితో పాటు ఆయన కరుణతో తన విమోచన రాజ్యమును నిర్మించాడు.

సృష్టి మీద దేవుని పరిపాలన యొక్క ప్రగతిశీల స్వభావము కాలక్రమములో జరిగిన పురోగమనములకు దారితీసింది మరియు అవి లేఖనములో ప్రస్తావించబడిన పలు యుగముల మధ్య విచ్ఛేధమునకు కారణమైయ్యింది అని అనేకమంది వేదంతవేత్తలు గుర్తించారు. అయితే అత్యంత స్పష్టమైన యుగముల సంబంధమైన పురోగమనము పాత మరియు క్రొత్త నిబంధనల మధ్య జరిగింది. అయితే బైబిలు అంతటిలో దేవుని యొక్క పలు నిబంధనల ప్రకారం వేదాంతవేత్తలు సాధారణంగా యుగములను గుర్తిస్తారు, మరియు అవి ముఖ్యముగా పాత నిబంధనలోని ఆదాము, నోవహు, అబ్రాహాము, మోషే మరియు దావీదు, క్రొత్త నిబంధనలో యేసుకు సంబంధించినవైయున్నవి.

ఉదాహరణకు, ప్రాయశ్చిత్త బలులకు సంబంధించిన నియమములు విమోచన చరిత్రలోని పలు సమయములలో పలు విషయములను ఆశించాయి. మోషే కాలములో, అవి మందిరములో బలులను కోరాయి. సొలొమోను కాలములో అవి దేవాలయములో బలులను కోరాయి. ఆరంభ క్రొత్త నిబంధన కాలములో, అవి సిలువ మీద యేసు మరణమును కోరాయి. మరియు క్రొత్త నిబంధనలో, అవి పూర్తిగా అంతరించిపోయాయి.

> నేటి — క్రీస్తు మరణించి, తిరిగిలేచి, తిరిగివచ్చుటకు సిద్ధముగా ఉన్న కాలములోని — విశ్వాసులముగా మనము విశేషముగా పాత నిబంధనను చదువునప్పుడు, మనము లేఖనమును అర్థము చేసుకొని అనువర్తించు విధానము పాత నిబంధనలోని ప్రజల విధానముల కంటే భిన్నమైనదిగా ఉండాలి. అయితే, అవును, మనము అసలు ఎలాంటి సర్దుబాట్లు చేయవలసిన అవసరము లేని ఇతర సమయములు కూడా ఉన్నాయి... ఉదాహరణకు బలుల వ్యవస్థను చూడండి. క్రీస్తు మన బలిగా ఉన్నాడు కాబట్టి మనము ఇక బలులను అర్పించవలసిన పని లేదు. కాబట్టి ఈ భావనలో చాలా తక్కువ అనువర్తన ఉంటుంది. నేను దేవాలయమునకు వెళ్లవలసిన పని లేదు ... ఒక జంతువు మీద నా చేతులు ఉంచి, అది నా పాపములన్నిటిని మోయునట్లు నేను దానిని వధించుటకు దగ్గరలో ఉన్న దేవాలయమునకు వెళ్లవలసిన పనిలేదు. కాబట్టి, అవును, విమోచన చరిత్రలో మనము లేఖనమును ఒక భిన్నమైన రీతిలో అనువర్తించు నేటి వంటి కాలములు ఉన్నాయి.

— డా. డేనియల్ ఎల్. కిమ్

> మనము ఒక లేఖనమును వ్యాఖ్యానించి, దానిని మన జీవితములకు అనువర్తించుకొనుచుండగా, విమోచన చరిత్రలో మనము ఉన్న సమయము దృష్ట్యా విమోచన చరిత్రలో ఒక వాక్యభాగము ఎక్కడ జరుగుతుందో కనుగొనుట చాలా కీలకమైయున్నది, ఎందుకంటే వారి విమోచన చరిత్ర యొక్క నేపథ్యములో కొన్ని వాక్యభాగములు మన నేపథ్యము కంటే భిన్నమైన రీతులలో అనువర్తించబడినవి అని స్పష్టముగా కనిపిస్తుంది. ఒక ఉదాహరణను చూద్దాము — పాత నిబంధనలోని బలుల వ్యవస్థ... జంతు బలులను గూర్చి పాత నిబంధనలో ఉన్న వాక్యభాగములు మనకు ఔచిత్యమైనవి కావు, కాని అవన్నీ క్రీస్తులో నెరవేర్చబడినవి అను విషయములో మాత్రం అవి నిశ్చయముగా ఔచిత్యమైనవిగా ఉన్నాయి. కాబట్టి, మనము ఆ వాక్యభాగములను చదువునప్పుడు, ఓహ్, నేను ఒక గొర్రెపిల్లను, లేక ఎద్దును, లేక పావురమును వెదకాలి అని మనము స్పందించము, కాని నా పాపమును కప్పుట కొరకు నేను క్రీస్తు వైపు చూడాలి. కాబట్టి, అనేక విధాలుగా — ఇది ఒక ఉదాహరణ మాత్రమే — కాని అనేక విధాలుగా మనము లేఖనములను చదివినప్పుడు, ఈ వాస్తవమును మనము పరిగణలోనికి తీసుకోవాలి: ఓహ్, విమోచన చరిత్రలో ఇది పాత నిబంధనకు అనుగుణంగా జరుగుతుంది. ఉదాహరణకు, మనము ఇక దైవాధిపత్యములో నివసించుటలేదు, కాబట్టి ఇశ్రాయేలు ప్రజల జీవితముల విషయములో వాస్తవములైయున్న కొన్ని విషయములు, నేటి విశ్వాసులమైన మన జీవితములలో వాస్తవములు కాకపోవచ్చు. మనము ఎల్లప్పుడూ ఒక వాక్యభాగము యొక్క వ్యాకరణ నేపథ్యమును మాత్రమే దృష్టిలో ఉంచుకోము గాని దాని విమోచన చారిత్రిక నేపథ్యమును దృష్టిలో ఉంచుకొని, క్రొత్త నిబంధన తరువాత కాలము యొక్క వాస్తవికత దృష్ట్యా మనము విశ్వాసులకు దీనిని సరియైన రీతిలో అనువర్తించవచ్చు.

— డా. రాబర్ట్ జి. లిస్టర్

అనేక విధాలుగా, బైబిలు చరిత్ర ఎదుగుచున్న చెట్టును పోలియున్నది. ప్రతి చెట్టు విత్తనములో నుండి ఎదుగుతుంది, ఒక చిన్న మొక్క అవుతుంది, తరువాత పెద్ద చెట్టుగా వృద్ధిపొందుతుంది. చెట్టు ఏమి

కాబోతుందో అదంతా ఆ మొదటి విత్తనములో ఉంటుంది. అయితే కాలక్రమములో చెట్టు సంపూర్ణ పరిపక్వత పొందుటకుగాను ఎదగాలి మరియు వృద్ధి చెందాలి.

ఇదే విధముగా, విమోచన బైబిలు చరిత్ర అంతటా ఎదిగి పురోగమనము చెందింది. మరియు బైబిలును మన జీవితములకు అనువర్తించుకొనుచుండగా, మనము ఈ పురోగమనములను పరిగణలోనికి తీసుకోవాలి. బైబిలు అంతా మనకు ఔచిత్యము కలిగినదిగా ఉన్నదని మరియు అధికారికముగా ఉన్నదని ఈ పురోగమన పద్ధతి తెలియజేస్తుంది, కాని ఆ మునుపటి ప్రత్యక్షతను తదుపరి ప్రత్యక్షత యొక్క వెలుగులో మనము అనువర్తించవలసియున్నది.

యుగముల సంబంధమైన పురోగమనమును గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, నేటి మన సంస్కృతులను మరియు బైబిలులో సూటిగా ఉద్దేశించబడిన సంస్కృతులను వ్యత్యాసపరచు సాంస్కృతిక పురోగమనములు అను ఆలోచనను విశదీకరిద్దాము.

## సంస్కృతి సంబంధమైన

లేఖనము యొక్క వాస్తవిక మరియు ఆధునిక శ్రోతల మధ్య సాంస్కృతిక పురోగమనములను గూర్చి ఆలోచన చేయుటలో, మనము పోలికలను మరియు వ్యత్యాసములను రెంటిని గుర్తించాలి. పోలికల విషయములో, "అబ్రాహాము అనుభవమును పోలియున్న ఏ విధమైన సాంస్కృతిక పద్ధతులను మనము ఎదుర్కొనుచున్నాము?" మరియు "మన సంస్కృతి దావీదు సంస్కృతిని పోలినదిగా ఎలా ఉన్నది?" వంటి ప్రశ్నలను మనము అడగాలి. మరియు వ్యత్యాసముల విషయములో, "పాత నిబంధనలోని ప్రాచీన సమాజముల నుండి మానవ సంస్కృతిలో ఇంత గొప్ప మార్పు ఎలా జరిగింది?" మరియు "ఏ ఆచారములు మరియు పరంపరలు భిన్నముగా ఉన్నాయి?" వంటి ప్రశ్నలను మనము అడగాలి. ఇట్టి ప్రశ్నలకు మనమిచ్చు జవాబులు మనము నేడు లేఖనమును అనువర్తించు విధానము కొరకు ప్రాముఖ్యమైన అంతర్భావములను కలిగియుంటాయి.

> బైబిలు వ్రాయబడిన సంస్కృతి స్పష్టముగా మన సంస్కృతి కంటే భిన్నమైనదిగా ఉన్నది. మనలో చాలామందిమి, వ్యవసాయము చేయు పల్లె ప్రాంతములలో నివసించుటలేదు. కొంతమంది నివసిస్తున్నారుగాని, పట్టణములలో ఉన్న మనము మాత్రం అలా నివసించుటలేదు. కాబట్టి మనము కొన్ని మార్పులను చేయవలసియున్నది. అలాగే మనము క్రీ.పూ. 1000లో కూడా నివసించుట లేదు, ఆ కాలములో వ్యాపారము బేత్లెహేము పట్టణ ద్వారము బయట జరిగేది — రూతు

గ్రంథమును చదవండి. ఆ దినములలో మీరు ఒక న్యాయసంబంధమైన ఒప్పందమును ఎలా చేసుకునేవారో మీకు తెలుసా? అవును, మీరు మీ పాదరక్షలను తీసి, ఒక విధంగా దానితో కరచాలనం చేసేవారు. అవును, ఇది వినడానికి వింతగా ఉన్నది. మనము కాంట్రాక్టులు సైన్ చేసే మరియు విభిన్నమైన ఒప్పందములు కలిగియున్న విభిన్నమైన సంస్కృతిలో నివసించుచున్నాము. పలు సంస్కృతులు పలు విధములుగా వ్యాపారం చేస్తాయి, మరియు స్త్రీ పురుషుల మధ్య అనుబంధములు విభిన్నమైన రీతులలో ఉంటాయి. సమస్త విషయములకు విభిన్నమైన సాంస్కృతిక వ్యక్తీకరణములు ఉంటాయి. దీని పట్ల మనము అవగాహన కలిగియుండి, బైబిలులో విభిన్నమైన విధానములు ఉన్నాయని గుర్తించాలి. పనులు విభిన్నమైన రీతులలో జరుగు సంస్కృతులలో మనము నివసించుచున్నాము. అయితే, మనం వ్యాపారమును ఎలా చెయ్యాలి అను విషయమును గూర్చి బైబిలు మనకు నియమములను ఇస్తుంది; మనము నిజాయితీతో వ్యాపారము చేయాలి. రూతు గ్రంథములో మీరు దీనిని చదవవచ్చు. కాబట్టి మనము మన పాదరక్షలను తీయకపోయినప్పటికీ, మన వ్యాపార లావాదేవీలలో మనము నైతిక నిజాయితీ అను నియమమును అనువర్తించుకోవాలి.

— డా. పీటర్ వాకర్

మన వ్యక్తిగత పరిస్థితిని గూర్చి ఆలోచన చేస్తూ, దానిని వాస్తవిక శ్రోతల యొక్క కాలముతో పోల్చుచుండగా, క్రొత్త నిబంధన కాలమునకు మనకు కనీసం రెండు వేల సంవత్సరముల అవధి ఉన్నదని, మరియు పాత నిబంధనకు మనకు కనీసం మూడు వేల సంవత్సరముల అవధి ఉన్నదని మనము గుర్తించాలి. కాబట్టి, వాస్తవిక శ్రోతల అనుభవము నుండి మనలను వ్యత్యాసపరచు తేడాలు, సాంస్కృతిక భేదములు ఉండవచ్చు. టెక్నాలజీ చాలా మారిపోయింది అనునది మాత్రం చాలా స్పష్టమైన విషయమైయున్నది. కాబట్టి, ఉదాహరణకు, మనము ఎంతో దృశ్యాత్మకమైన సంస్కృతి, త్వరిత సంభాషణకు అలవాటు పడిన సంస్కృతిగా, ఇతరులతో సంభాషించుటకు టెక్నాలజీని ఉపయోగించు సంస్కృతి వలె ఉన్నాము. మరియు ప్రాచీన కాలములో, రెండు వేల సంవత్సరముల మునుపటిని గూర్చి ఆలోచన చెయ్యండి, అప్పుడు యోహాను ప్రకటన గ్రంథమును వ్రాసినప్పుడు, దానిని ఒక

సమాజము నుండి మరొక సమాజమునకు ఒక వ్యక్తి ఒక ఉత్తరము వలె తిప్పుట జరిగింది. అతడు ఒక సంఘము నుండి మరొక సంఘమునకు ప్రయాణించుటకు ఎంత కాలము పట్టియుండవచ్చు. ఆ రోజులలో త్వరగా సంభాషణ లేదు. ప్రకటన గ్రంథమును గూర్చి ఆలోచన చేయునప్పుడు స్పష్టమైయ్యే మరొక విషయము ఏమిటంటే, ప్రకటన గ్రంథము ప్రాథమికముగా వినుట కొరకు ఉద్దేశించబడింది. కాబట్టి, గ్రంథము యొక్క ఆరంభములోనే చదువు ఒక వ్యక్తి మీద మరియు విను అనేకమంది మీద ఒక ఆశీర్వాదము పలుకబడింది, మరియు అది వాస్తవముగా అర్థము చేసుకొనవలసియుండిన విధానమునకు సూచనగా ఉన్నది, మరియు దానిలో ఒక వ్యక్తి శ్రోతల కొరకు పుస్తకమంతటిని చదవవలసియుండినది. మన విషయములో, ప్రకటన గ్రంథమును చదువుచున్నప్పుడు నిదానించుట చాలా సులువైన పనే. మనము ఒకసారి ఆగి ఒక వచనమును ధ్యానము చేసి దాని అర్థమును గ్రహించుటకు ప్రయత్నించవచ్చు. అయితే, వాస్తవిక శ్రోతలకు, 22 అధ్యాయములు ఒకదాని తరువాత ఒకటి ఒక ఉరవడిగా ప్రవహించాయి. కాబట్టి, గ్రంథము యొక్క అనుభవము భిన్నమైనదిగా ఉన్నది. మరియు నా ఆలోచన ప్రకారం దీని వలన కలిగిన పరిణామాలలో ఒకటి ఏమిటంటే, ప్రకటన గ్రంథము యొక్క వాస్తవిక శ్రోతలు ఆ ప్రవాహములో కొట్టుకొనిపోయి ఉంటారు, దానిని పూర్తిగా గ్రహించలేక ఒక సమయము వచ్చే సరికి ప్రతి వివరమును గూర్చి చింతించుట మాని, గ్రంథము యొక్క సాధారణ ఉద్దేశమును గ్రహించి ఆ గ్రంథములోని సాధారణ విషయములు వారి పరిస్థితులతో మాట్లాడుటకు అనుమతి ఇచ్చియుంటారు. మరియు అక్కడ ఇవ్వబడిన రూపములు ఒకదాని తరువాత మరొకటి వస్తూ ప్రతిదానిని అర్థము చేసుకొనుటకు ప్రయత్నించుటకు బదులుగా మన హృదయ అవసరతతో మాట్లాడతాయి. కాబట్టి, సాంస్కృతిక భిన్నత్వము లేఖనమును గూర్చిన మన అవగాహనను మరియు మనము లేఖనమును చదువు విధానమును ప్రభావితము చేయు విధానమునకు ఇది ఒక ఉదాహరణయైయున్నది.

— డా. డేవిడ్ డబ్ల్యు. చాప్మన్



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యుగముల సంబంధమైన మరియు సంస్కృతి సంబంధమైన పురోగమనములతో పాటుగా, నేటి ప్రజలను బైబిలులోని వాస్తవిక శ్రోతలతో వ్యత్యాసపరచు వ్యక్తిగత పురోగమనముల మీద కూడా మనము దృష్టిపెట్టాలి.

## వ్యక్తిగతమైన

బైబిలులోని ప్రజలు మరియు మన సమకాలీన లోకములో నివసించిన ప్రజల మధ్య ఎన్నో పోలికలు ఉన్నాయి, కాని ఆధునిక మరియు ప్రాచీన ప్రజల మధ్య అనేక వ్యత్యాసములు కూడా ఉన్నాయని మనము గుర్తించాలి. మరియు బైబిలు భాగములను మనము సరియైన రీతిలో అనువర్తించాలని కోరితే, ఈ వ్యక్తిగత భేదములను మనము పరిగణలోనికి తీసుకోవాలి.

ఉదాహరణకు, "బైబిలులో మనము చూచు ప్రజలతో మన వ్యక్తిగత జీవితములను ఎలా పోల్చగలము?" "సమాజములో మనకు ఎలాంటి బాధ్యతలు ఉన్నాయి?" "మన ఆత్మీయ స్థితి ఏమిటి?" "ఆ వ్యక్తి లేక ఈ వ్యక్తితో పోల్చితే, మనము దేవుని ఏ విధంగా సేవిస్తున్నాము?" "మన ఆలోచనలు, క్రియలు మరియు భావనలు బైబిలు రచయితల ఆలోచనలు, క్రియలు మరియు భావనలతో ఎలాంటి పోలికను కలిగియున్నవి?" వంటి ప్రశ్నలను మనము అడగాలి. ప్రాచీన ప్రజలు మరియు ఆధునిక ప్రజల మధ్య ఉన్న వ్యత్యాసములను పరిగణలోనికి తీసుకొని, మన జీవితములలోని విశేషమైన పరిస్థితులకు బైబిలును ఎలా అనువర్తించుకొనవచ్చో మనము మరింత ఉత్తమమైన రీతిలో అర్థము చేసుకోగలము.

లేఖనము యొక్క వాస్తవిక మరియు ఆధునిక శ్రోతల మధ్య ఉన్న యుగముల సంబంధమైన, సంస్కృతి సంబంధమైన మరియు వ్యక్తిగత పురోగమనములను గుర్తించుట మన దినములలో బైబిలును అనువర్తించుటలో అత్యంత కఠినమైన విషయములలో ఒకటైయున్నది. అయితే మనము దీనిని జాగ్రత్తగా చేసిన యెడల, దేవుని ఘనపరచు విధముగా, ఇతరుల పట్ల బాధ్యతాయుతముగా, మరియు మన కాలములకు అనుగుణంగా లేఖనములను అనువర్తించుటలో ఇది మనకు ఎంతో సహాయపడగలదు.

## ముగింపు

లేఖనమును అనువర్తించుటను గూర్చిన ఈ పాఠములో, బైబిలు యొక్క వాస్తవిక అర్థమును మన ఆధునిక పరిస్థితులకు అనుబంధపరచు మూడు సామాన్య కారకములను మనము విశదీకరించాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లేఖనము యొక్క ఆధునిక అనువర్తనములను చేయవలసిన అవసరతను గూర్చి మనము మాట్లాడాము. లేఖనమును ఎలా అనువర్తించాలో నిర్ధారణ కలిగించుటలో మనకు సహాయపడు వాస్తవిక మరియు ఆధునిక శ్రోతల మధ్య అనుబంధములను మనము చర్చించాము. మరియు లేఖనము వ్రాయబడిన నాటి నుండి కలిగిన కొన్ని పురోగమనములను మనము పరిగణించాము, మరియు సమకాలీన శ్రోతల కొరకు మన అనువర్తనములను ఉపయోగించుటలో ఈ పురోగమనములు మనలను బద్ధులనుగా చేయు కొన్ని విధానముల మీద విశేషమైన దృష్టిని పెట్టాము.

తరువాత తరములవారు ప్రక్కనబెట్టుట కొరకు లేఖనములు వ్రాయబడలేదు అని మనము ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. భిన్నముగా, చరిత్రయందంతటా దేవుని ప్రజలు వాటిని ప్రేమించి, విధేయత చూపుట కొరకు అవి వ్రాయబడినవి. ఈ కారణం చేత, బైబిలు మొదటిగా వ్రాయబడిన కాలములో ఉన్న విధముగానే నేడు కూడా అంతే ఔచిత్యము కలిగినదిగాను, వాస్తవమైనదిగాను ఉన్నది. బైబిలు దినములకు మరియు నేటికి మధ్య జరిగిన పురోగమనములను మనము సమీక్షించాలి, మరియు అలా చేసినప్పుడు, మనము మునుపటి ప్రజల కొరకు మాత్రమేగాక, నేడు నివసించుచున్న ఆయన ప్రజల కొరకు కూడా దేవుని చిత్తమును వివేచింపగలము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.